క్లుప్తంగా

మాలమహానాడు మండల అధ్యక్షుడిగా భరత్



భరత్‌కు నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న

పెన్‌పహాడ్ : మాల మహానాడు మండల అధ్యక్షుడిగా అనాజీపురం గ్రామానికి చెందిన అనుములపురి భరత్‌ను శనివారం రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొల్లెద్దు వినయ్, బొప్పని రవి, మహేష్, చింటు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 6న వరంగల్‌కు చెందిన శరత్ మ్యాక్సీవిజన్ లేజర్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు శనివారం ప్రకటనలో తెలిపారు. కావున పెన్షనర్లు తమ హెల్త్‌కార్డులతో ఈ శిబిరానికి హాజరై వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు.

జీవాలకు పీపీఆర్ టీకాలు



కుంచమర్తిలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో శనివారం 500 గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్‌ఓ కేఎస్ఎస్. పద్మ, సిబ్బంది యాకయ్య, యాదగిరి, పెంపకందారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఉయ్యాలవాడలో ఆర్థికసాయం అందిస్తున్న ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్

అర్వపల్లి : ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చెరుకు వెంకటయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో అతడి మృతదేహాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్ సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య గ్రామ కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, తొట్ల శ్రీను, సోమయ్య, వనం గోపాల్, అలుగుబెల్లి భాస్కర్‌రెడ్డి, పానుగంటి నాగరాజు, బోడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



కొనుగోలు కేంద్రంలోని ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ సత్యం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. సత్యం సందర్శించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తేవాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ధాన్యం రాశుల్లో తేమశాతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది ఆడెపు శ్రీకాంత్, సూరారపు శ్రీనివాస్, రైతులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

మునగాల : భూమి, భుక్తి, ప్రజల విముక్తి కోసం సాగిన విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధనకు పోరాడాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కొక్కిరేణిలో పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే ప్రధాన నాయకులు చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటి ఎందరో వీరులు అమరులయ్యారని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి ఏటా నవంబర్ 1 నుంచి 9 వరకు సంస్మరణ సభలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రజాధనాన్ని వృథా చేస్తూ కమీషన్లతో పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ సీనియర్ నాయకులు సైదులు, వట్టెపు కోటయ్య, ఎల్లావుల శివ, భిక్షం, వీరయ్య, కరుణాకర్, అంజయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ.. రెండే నామినేషన్లు

- సూర్యాపేటలో ఒకరు, తుంగతుర్తిలో ఒకరు
- పేటలో స్వతంత్ర అభ్యర్థి యాదగిరి, తుంగతుర్తిలో ఆర్‌పీఐ అభ్యర్థి జానయ్య నామినేషన్ దాఖలు



భానుపురి : నామినేషన్ పత్రాలను ఆర్వో వీరబ్రహ్మచారికి అందిస్తున్న పి.యాదగిరి



తుంగతుర్తి ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న దేవరకొండ జానయ్య

భానుపురి : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట ఆర్వో పరిధిలో నామినేషన్ల ప్రక్రియ శనివారం రెండోరోజు కొనసాగింది. ఈ సందర్భంగా నకిరేకల్ ప్రాంతానికి చెందిన పి.యాదగిరి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ కె.వీరబ్రహ్మచారికి అందించారు. తొలిరోజు లింగిడి వెంకటేశ్వర్లు నామినేషన్ వేయగా.. మొత్తంగా సూర్యాపేట ఆర్వో పరిధిలో ఇప్పటి వరకు 2 నామినేషన్లు దాఖలయ్యాయి.

తుంగతుర్తిలో ఆర్‌పీఐ అభ్యర్థి..

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి రెండవ రోజు శనివారం ఒక నామినేషన్ దాఖలైంది. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ఆర్‌ఓ కార్యాలయంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) అభ్యర్థి దేవరకొండ జానయ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పథకాలు



మద్దిరాల : కుక్కడం గ్రామంలో ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మద్దిరాల : బీఆర్ఎస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం రెడ్డిగూడెం, రామచంద్రాపురం, గుమ్మడవెల్లి, చందుపట్ల, కుంటపల్లి, కుక్కడం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గంలో మిగిలిన పనులను పూర్తి చేస్తానని తెలిపారు. మేనిఫెస్టోలో లేని పథకాలను కూడా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మాటలకు మోసపోవద్దని సూచించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ శోభన్‌బాబు, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోడి శ్రీనివాస్, సర్పంచ్ వెలుగు వెంకన్న, యాకయ్య, మల్లు కపోత్తంరెడ్డి, గుడ్ల వెంకన్న, కన్న వీరన్నగౌడ్, ఆకుల ఉప్పయ్య, తీగల వెంకన్న, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, ఎం.నర్సయ్య పాల్గొన్నారు.

మృతురాలుకు ఎమ్మెల్యే నివాళి



తుంగతుర్తి : మృతురాలుకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారం సర్పంచ్ ప్రణీతజయచందర్‌రెడ్డి అత్త ఉప్పునూతల సుకన్యదేవి శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మృతురాలి భౌతికకాయాన్ని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సందర్శించి, మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎర్రోజు నారాయణ, కొడిదెల ఎల్లయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, యాదగిరి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి



ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సునీత

సూర్యాపేట : సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని మంత్రి సతీమణి సునీత అన్నారు. శనివారం పట్టణంలోని పిల్లలమర్రి, 12వ వార్డులో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గడపగడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత మేనిఫెస్టోల్లో చెప్పిన వాగ్దానాలన్నింటిని నెరవేర్చిన పార్టీ దేశంలో ఒక్క బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. గత పాలకుల హయాంలో అంతర్గత రహదారుల నిర్మాణాలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే వారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

అనంతారం వాసికి డాక్టరేట్

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఐతరాజు శ్రీనివాస్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వాణిజ్య శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందాడు. ఆయన సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు అనే అంశంపై అధ్యయనం చేసినందుకు ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం



తుంగతుర్తి : సింగారంతండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని రావులపల్లి, సింగారంతండా, మొండికుంటతండా, కాశీతండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలు అన్నివర్గాల ప్రజలకు చేరాయన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాయకులు గుండగాని రాములు, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రసాద్, మనోజ్, పద్మ, శంకర్, శ్రీను, నాగు, వెంకన్న, వీరు, గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కిషోర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని బీఆర్ఎస్ మండల నాయకుడు బోయిళ్ల తిరుమల్‌రావు అన్నారు. కిషోర్ గెలుపు కోసం శనివారం మండలంలోని అడివెంల గ్రామ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

స్థానికుడిని గెలిపిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి



జాజిరెడ్డిగూడెంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానికుడిని గెలిపిస్తేనే ఈప్రాంతం అభివృద్ధి చెందుతుందని అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. జాజిరెడ్డిగూడెం, నాణ్యతండా, సూర్యానాయక్‌తండా, కోమటిపల్లి గ్రామాల్లో శనివారం జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున ఇక్కడ కూడా ఆ పార్టీని గెలిపిస్తే కేంద్రం నిధులు అధికంగా రానున్నాయని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, మారపాక రాములు, బైరబోయిన నాగయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, జిన్నె అశ్విన్, బింగి రమేష్, ఎల్. వెంకటయ్య, నున్న మల్లేష్, రవి, హనుమంతు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ఈదులూరి విజయ ఆ పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చారు. ఉపాధ్యాయులు శనివారం విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశా రు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయుడు కొడకండ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన జయ పాఠశాల విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలింపియాడ్‌లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలకు చెందిన 80 మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం అభినందించి మాట్లాడారు. 5వ తరగతి నుంచి ఎనిమిది మంది, 6వ తరగతి నుంచి 12 మంది, 7వ తరగతి నుంచి 16 మంది, 8వ తరగతి నుంచి 17 మంది, 9వ తరగతి నుంచి 15 మంది, 10వ తరగతి నుంచి 12 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ విద్యార్థులను అభినందించారు.

పిడమర్తి రవికి టికెట్ కేటాయించాలి



తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

తుంగతుర్తి : తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవికి కాంగ్రెస్ నుంచి తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఉస్మానియా విద్యార్థి నాయకుడు మిట్టగడ్డుల రమేష్ అన్నారు. పిడమర్తి రవికి మద్దతుగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి, జైలు జీవితం గడిపిన నాయకుడు పిడమర్తి రవి అన్నారు. రాష్ట్ర బహుజన గొంతుకగా ఎన్నో సమస్యలపై స్పందించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గానికి 60వేలకుపైగా ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ అధిష్టానం పిడమర్తి రవిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు పేరాల ప్రవీణ్, వెంకన్న, సైదులు, సుధాకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవికి తుంగతుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని ఓయూ జేఏసీ చైర్మన్ మిట్టగడ్డుల రమేష్ కోరారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరికంటి నవీన్, మిట్టగడ్డుల నరేష్, పేరాల ప్రవీణ్, తడకమళ్ల వెంకన్న, చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

మునగాల : మునగాల మండలంలోని సీతానగరంలో శనివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పుల్లూరి శివాజీ, ఉపాధ్యక్షుడిగా సూరేపల్లి సురేష్, కార్యదర్శిగా పుల్లూరి రవి, ప్రధాన కార్యదర్శిగా సిరపంగి వినయ్, కోశాధికారిగా సూరేపల్లి వేణును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షుడు పల్లపు సతీష్, సర్పంచ్ పుల్లూరి ఉపేందర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు గోగుల లక్ష్మణ్, మండల ఇన్‌చార్జ్ సైదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టార్పాలిన్లు రాక అన్నదాతల అవస్థ

- ఐదేళ్లుగా నిలిచిన సబ్సిడీ టార్పాలిన్ల పంపిణీ
- బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనలేక రైతుల కష్టాలు
- పంపిణీని పునరుద్ధరించాలని వేడుకోలు



జాజిరెడ్డిగూడెంలోని సబ్ మార్కెట్ యార్డులో రైతులు సొంతంగా తెచ్చుకున్న టార్పాలిన్లు



అర్వపల్లి శివారు సీతారాంపురం సమీపంలో ధాన్యం రాశులపై కప్పిన టార్పాలిన్లు

అర్వపల్లి : ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రతి సీజన్‌లో ధాన్యాన్ని ఆరబోయడం, కప్పడం కోసం టార్పాలిన్లు ఎంతో అవసరం. రాష్ట్ర ప్రభుత్వం టార్పాలిన్లను 50 శాతం సబ్సిడీపై అందజేస్తుంది. కానీ ఐదేళ్లుగా ఈ టార్పాలిన్‌ల పంపిణీ జరగడం లేదు. దీంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. బయట మార్కెట్‌లో ఈ టార్పాలిన్లు కొనాలంటే అధిక ధరలు ఉండటంతో రైతులు కొనలేకపోతున్నారు.

బయట మార్కెట్‌లో కొంటూ..

జాజిరెడ్డిగూడెం మండలంలో సీజన్‌కు 25 వేల ఎకరాల వరకు వరిని రైతులు సాగు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 9వేల మంది రైతులు పంటలు పండిస్తున్నారు. వీరంతా ప్రతి సీజన్‌కు టార్పాలిన్ల కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అంటే రూ.1250 రైతు చెల్లిస్తుండగా ప్రభుత్వం మరో రూ. 1250 చెల్లించి టార్పాలిన్లు పంపిణీ చేస్తుంది. కానీ 2019 నుంచి ఈ టార్పాలిన్ల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రైతులు రూ.3 వేలకు పైగానే వెచ్చించి బహిరంగ మార్కెట్‌లో కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా సబ్సిడీపై టార్పాలిన్ల పంపిణీని తిరిగి ప్రారంభిస్తే రైతులకు ఎంతో మేలు కలగనుంది.

ఇబ్బందులు పడుతున్నాం



ప్రభుత్వం ఐదేళ్ల నుంచి టార్పాలిన్ల పంపిణీని నిలిపివేసింది. బయట దుకాణాల్లో టార్పాలిన్లు కొనాలంటే ఒక్కో దానికి రూ.3 వేలకు పైగానే చెల్లించాల్సి వస్తోంది. టార్పాలిన్ల పంపిణీని ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలి.

– వజ్జె వినయ్, రైతు, రామన్నగూడెం

పంపిణీ నిలిచిపోయింది



ప్రభుత్వం నుంచి టార్పాలిన్ల పంపిణీ కొంత కాలంగా నిలిచిపోయింది. దీంతో రైతులకు టార్పాలిన్లు అందించలేకపోతున్నాం. ప్రభుత్వం తిరిగి ప్రారంభిస్తే రైతులకు మళ్లీ అందజేసే అవకాశం ఉంటుంది.

– ఆర్.శశిధర్‌రెడ్డి, ఏఓ

బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్న బీజేపీ



దురాజ్‌పల్లి : పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



చివ్వెంల : పాశ్యానాయక్ తండాలో మాట్లాడుతున్న సంకినేని

దురాజ్‌పల్లి : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ బీజేపీ అని, బీజేపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాసాయిగూడెం, శాంతినగర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వర్‌రావు వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో బస్క శ్రీనివాస్, ఇట్టమల్ల వెంకన్న, వాంకుడోత్ కృష్ణ, పాడేటి లింగయ్య యాదవ్, బుషిగంపల లక్ష్మయ్య గౌడ్, బుషిగంపల సత్యంగౌడ్, లింగరాజు యాదవ్, ఉపేందర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటమి తప్పదు

చివ్వెంల : ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటమి తప్పదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాశ్యానాయక్ తండా, బద్యాతండా, పిల్లల జెగ్గుతండా, పోలిమేర సూర్యాతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది నిరుద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధించారన్నారు. పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వారం లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌నాయక్, జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చివ్వెంల : హైదరాబాద్‌లో నవంబర్ 11న జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, గుంజలూరు, గుంపుల, వల్లభాపురం గ్రామాల్లో కరపత్రాలు ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించే ఈ సభకు మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సతీష్, చెరుకుపల్లి కిరణ్, రావిచెట్టు సత్యం, గోపి, వీరయ్య, లింగమ్మ, జానమ్మ, యల్లమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఆరాధ్య ఫౌండేషన్ ముందంజ



బియ్యం అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడు వద్దిగళ్ల మహేష్ ఇటీవల డెంగీతో మరణించారు. దీంతో ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ పంపించిన బియ్యం, ఆర్థికసాయాన్ని శనివారం మృతుడి కుటుంబీకులకు ఫౌండేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్, రెంటాల కరుణకుమార్, అభిలాష్, చిరంజీవి, బొల్లం లింగరాజు, సంజీవ, వెంకన్న, సత్తయ్య, నర్సయ్య, రమేష్, సురేష్, దుర్గయ్య, బన్నీ, శాంతయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగి మోసపోవద్దు

కోదాడరూరల్ : ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే అభ్యర్థులను నమ్మవద్దని, కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలకు లొంగి మోసపోవద్దని బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బీక్యాతండా, రామలక్ష్మీపురం, గణపవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మరోసారి మీబిడ్డగా ఆశీర్వదించి అధికారం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాల ఆచరణ అమలు చేసేందుకు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్‌లు అంబేద్కర్, పాముల మస్తాన్, పొట్టా శ్రీవిజయకిరణ్, బ్రహ్మం, బుచ్చమ్మ, వెంకట్‌రెడ్డి, శంకరశెట్టి కోటేశ్వరరావు, తుపాకుల భాస్కర్, గోపాల్‌కృష్ణ, రహీం తదితరులు పాల్గొన్నారు.

చెక్ పవర్ తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి : చెక్ పవర్ తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కేశవాపురం ఉప సర్పంచ్ తూము లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తనకు తెలియకుండా సర్పంచ్, అధికారులు కుమ్మక్కై చెక్‌పవర్‌ను తొలగించారని ఆరోపించారు. తన చెక్ పవర్ ను ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తే ఇష్టం వచ్చిన చోట చెప్పుకోమని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తన చెక్ పవర్‌ను పునరుద్ధరించాలని కోరారు.

'క్రిమినల్ కేసులు పెట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న కుంట్ల ధర్మార్జున్

భానుపురి : కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు ఇచ్చిన రిపోర్టు నేపథ్యంలో సీఎం కేసీఆర్‌తో సహా మంత్రులందరిపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట పట్టణంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జన సమితి మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ డీపీఆర్, డిజైన్లు ప్రజల ముందు ఉంచాలని కోరినా ప్రభుత్వం రహస్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం పెద్ద కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. ప్రాజెక్టు ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణంలో నాణ్యత ,నిర్వహణ పర్యవేక్షణ లోపాలతోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పడంతో వాస్తవాలు బయటకు వస్తున్నాయని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ – వైఫల్యం –వాస్తవాలపై ఇంజనీర్లతో నవంబర్ 11న సూర్యాపేటలో సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బంధన్ నాయక్, ఆత్మకూరు మండల కోఆర్డినేటర్ శ్రీనివాస్, యువజన సమితి నాయకులు కృష్ణ, యాకూబ్, రాజు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా హరీష్

హుజూర్‌నగర్ : భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కొండ హరీష్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి, పార్టీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డిలు ఆయనకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రభారీ ఈవీ రమేష్, బీజేపీ నాయకులు విజయ్ భాస్కర్‌రెడ్డి, గంగిపల్లి స్వామి, గుండెబోయిన వీరబాబు, పత్తిపాటి విజయ్, అంబళ్ల నరేష్, మస్తాన్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.